క్లుప్తంగా

పోస్టుకార్డు ఉద్యమం వాయిదా

నర్సంపేట : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారం రోజుల పాటు నిర్వహిస్తున్న వారోత్సవాల సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలో ఈనెల 9నుంచి 15వ తేదీ వరకు నిర్వహించనున్న కేంద్ర ప్రభుత్వంపై ఉపాధి హామీ కూలీల పోస్టు కార్డు ఉద్యమాన్ని వాయిదా వేస్తున్నట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మహిళా వారోత్సవాల అనంతరం పోస్టుకార్డు ఉద్యమం కొనసాగుతుందని తెలిపారు.

విగ్రహాల ప్రతిష్ఠ పూజలు



నల్లబెల్లి : మండలంలోని మేడపల్లిలో రాజరాజేశ్వరస్వామి, అంజనేయస్వామి, గణపతి, నవగ్రహ నాగేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. శివశక్తి పీఠం ఆధ్వర్యంలో వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. నేడు గురువారం విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శివ సాంబరాజ్ స్వామి, మేడపల్లి, రాంపూర్ జంట గ్రామాల ప్రజా ప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోచమ్మ, అభయాంజనేయ స్వామి..



సంగెం : మండలంలోని తిమ్మాపూర్‌లో పోచమ్మతల్లి, అభయాంజనేయ స్వామి, నవగ్రహ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవతల యంత్ర, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం బుధవారం వైభవంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



చెన్నారావుపేట : మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, ఆరోగ్యంగా ఎదగాలని వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 639సంఘాలకు రూ.35.92 లక్షల వడ్డీ లేని రుణాల డిస్బర్స్మెంట్ ప్రొసిడింగ్ కాపీలను మహిళా సంఘాల సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుండె మల్లయ్య, సొసైటీ చైర్మన్ మురహరి రవి, డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్, ఏపీఎం ఈశ్వరయ్య ఉన్నారు.

యాసంగికి పూర్తి స్థాయిలో సాగునీరు

ఖానాపురం : యాసంగిలో పంటలకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించనున్నట్లు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు తెలిపారు. ఈ మేరకు మండలంలోని కీర్యతండా శివారులో గోదావరి జలాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల ఆయకట్టు కింద సాగు చేసిన పంటలకు చివరి వరకు నీరు అందిస్తామన్నారు. రైతులు అధైర్య పడొద్దని సూచించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌టీపీ యూత్ మండల అధ్యక్షుడిగా అనిల్

నడికూడ : వైఎస్సార్‌టీపీ యువజన విభాగం మండల అధ్యక్షుడిగా మండలంలోని కంఠాత్మకూర్‌కు చెందిన అనిల్‌ను జిల్లా అధ్యక్షుడు జిన్నారపు మహేష్ నియమించారు. ఈ మేరకు అనిల్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో అనిల్ బుధవారం మాట్లాడారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఆదేశాలకు మేరకు జిల్లా అధ్యక్షుడు మహేష్ తనను నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, యువజన సమస్యల పరిష్కారానికి పాటుపడతానని చెప్పారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను వినియోగించుకోండి

శాయంపేట : బీఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి ఏర్పాటు చేసిన జీఎంఆర్‌ఎం ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను యువత వినియోగించుకోవాలని ఎంపీటీసీ గొట్టిముక్కల స్వాతి విష్ణు కోరారు. మండలంలోని తహరాపూర్ గ్రామంలో ఆ ట్రస్ట్ విన్ మోటార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. డ్రైవింగ్‌లో శిక్షణ పొందితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు కొమ్ముల శివ, వార్డు సభ్యుడు కొమ్ముల సంతోష్, ట్రస్ట్ సభ్యులు బొజ్జం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: సమావేశంలో మాట్లాడుతున్న అంగోత్ అరుణ



పర్వతగిరి: కేక్ కట్ చేస్తున్న సర్పంచ్, మహిళలు



సంగెం: మహిళా దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ కళావతి



నెక్కొండలో..



అంతర్జాతీయ మహిళా దినోత్సవం

జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాలలో, ఆయా కార్యాలయాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వృద్ధులను, మహిళలను, ఉద్యోగులను సన్మానించారు. ఆయా కార్యక్రమాలలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్ వర్క్



చైర్‌పర్సన్ అరుణను సన్మానిస్తున్న బాధ్యులు



నర్సంపేట: సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ గుంటి రజని, పాల్గొన్న మహిళలు



చెన్నారావుపేట: మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో ఉత్తమ ఉద్యోగులు, మహిళలకు సన్మానం



చెన్నారావుపేట: జాగృతి హైస్కూల్‌లో..



ఖానాపురంలో..



నర్సంపేట: ఆచార్య డిగ్రీ కళాశాలలో..



గీసుకొండ : కొమ్మాలలో..



నర్సంపేట: బీజేపీ కార్యాలయంలో..



ఖానాపురం: అశోక్‌నగర్‌లో సర్పంచ్ గొర్రె కవిత



నర్సంపేట: మహిళలను సన్మానిస్తున్న స్పందన హోప్ సొసైటీ బాధ్యులు



నల్లబెల్లిలో..



రాయపర్తి: కాట్రపల్లిలో..



వర్ధన్నపేట: ప్రభుత్వ ఆస్పత్రిలో..



దుగ్గొండి: కవితను సన్మానిస్తున్న బాధ్యులు

కేటీఆర్ సభకు తరలిన నాయకులు

రాయపర్తి : మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణకేంద్రంలో నిర్వహించిన మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. టీఆర్ఎస్ శ్రేణులతో పాటు మహిళా సంఘాల సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో ఆటోలు, ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై బండారి రాజు ఆటో యజమానులకు అవగాహన కల్పించారు. ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ గారె నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్, ఎండీ నయీం, పోగులకొండ వేణు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే లక్ష్యం

● పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

ఆత్మకూరు : పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) పని చేస్తోందని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని పరకాల, నడికూడ, దామెర, ఆత్మకూరు మండలాలకు చెందిన 25 మందికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.10 లక్షల విలువైన చెక్కులను హనుమకొండలోని నివాసంలో ఆయన బుధవారం పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అధికారం చేపట్టినప్పటి నుంచి పేదల సంక్షేమమే పరమావధిగా అనేక పథకాలకు, అభివృద్ధి పనులకు కార్యాచరణ రూపొందించి సమర్థవంతంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందించడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో పేదలు కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకుంటే ఆర్థికసాయం అందిస్తున్నట్లు తెలిపారు. సమైక్య పాలనలో రాష్ట్రం విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, వ్యవసాయ, తదితర అన్ని రంగాల్లో వెనుకబడిందని చెప్పారు. సీఎం కేసీఆర్ రైతులు, కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి క్రియాశీలకంగా పని చేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జుల ఉమ

నర్సంపేట : దేశంలో, రాష్ట్రంలో మహిళల కోసం ఏర్పాటు చేసిన చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు గుజ్జుల ఉమా డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారత పేరిట అనేక వాగ్దానాలు చేసి వాటి అమలులో విఫలమయ్యారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మనువాద భావజాలంతో మహిళా హక్కులను కాలరాస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి.ఫరీదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, నాయకులు తాళ్లపెల్లి ప్రవళిక, పాశం శ్రీలత, జెట్టి విజయలక్ష్మి, గణిపాక ఇంద్ర, శీలం యాకలక్ష్మి, గట్టి సమ్మక్క, మహిళలు పాల్గొన్నారు.

జర్నలిస్టు కుటుంబానికి ఆర్థికసాయం

రాయపర్తి : మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు చిన్నాల హరిప్రసాద్‌యాదవ్ ఇటీవల హైదరాబాద్‌లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు తెలంగాణ యాదవ జర్నలిస్టు యూనియన్(టీవైజేయూ) నాయకులు బుధవారం బాధిత జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం రూ.లక్ష ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో టీవైజేయూ రాష్ట్ర కో కన్వీనర్ శెట్టి హరికృష్ణ యాదవ్, రాష్ట్ర కమిటీ సభ్యుడు దోటి నాగరాజు యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్లు మాదం రజినీకుమార్ యాదవ్, బోయిని భిక్షపతి యాదవ్, ప్రశాంత్ యాదవ్, జయరాం రమేష్ యాదవ్, దాడి చిరంజీవి యాదవ్, రవీందర్, వంగ రమేష్, చిన్నాల యశ్వంత్, గట్టికల్ సర్పంచ్ చిన్నాల వనజలక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సాయం అందజేస్తున్న టీవైజేయూ నాయకులు

దాడులను అరికట్టడంలో విఫలం

చెన్నారావుపేట : మహిళలపై చేస్తున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి రత్నమాల అన్నారు. ఈ మేరకు మండలంలోని లింగగిరి గ్రామంలో పేదలు వేసుకున్న గుడిసెలను ఆమె బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సమస్యల కోసం మనమే పోరాటాలు చేసుకోవాలన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను సమష్టిగా పోరాటం చేసి తరిమికొట్టాలన్నారు. ప్రభుత్వం ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5లక్షల సాయం అందించాలన్నారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నమిండ్ల స్వామి, మండల కార్యదర్శి మొగులోజు శారద, మండల అధ్యక్షుడు పసునూటి స్వామి, పోగుల అశోక్, శంకరన్న పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర కార్యదర్శి రత్నమాల

ఎమ్మెల్యే సహకారంతోనే గ్రామాభివృద్ధి



శాయంపేట : భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సహకారంతోనే గ్రామంలో అభివృద్ధి జరుగుతోందని కొప్పుల సర్పంచ్ గోలి మాధురి మహేందర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని ఆ గ్రామంలో రూ.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను బుధవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో రోడ్డు సదుపాయం కల్పించేలా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చొరవ తీసుకుని రూ.20 లక్షలు మంజూరు చేయించడంతో పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రజలకు అవసరమైన తాగునీటి, రోడ్లు, డ్రైయినేజీ, ఇతర మౌలిక వసతులు కల్పించడానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి చొరవ చూపిస్తున్నట్టు తెలిపారు. ప్రజాసమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల శ్రీనివాస్, ఉపసర్పంచ్ అట్ల తిరుపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు మధుసూదన్ ఉన్నారు.

ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటలో గల భూనీలా సమేత వేంకటేశ్వర ఆలయ నూతన కార్య నిర్వహణ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కృష్ణారెడ్డి, అధ్యక్షుడిగా వెంకటనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా గిరగాని నర్సయ్య, కార్యదర్శిగా వెంకటనారాయణ, సహాయ కార్యదర్శిగా చెడిపాక ఉపేందర్, కోశాధికారిగా మధుకర్, సభ్యులుగా ఎలంశెట్టి ప్రసాద్, మల్లయ్య, శ్రీనివాస్, మధుసూదన్‌రావు, మోహన్, పిచ్చిరెడ్డి, పగడాల రాంనర్సింహారెడ్డి, వెంకటేశ్వర్లు, హేమాంబ్రచారి, శ్రీను, మధు, చిట్యాల దయాకర్, యాకన్నలు ఎన్నికయ్యారు.

ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

ఖానాపురం మండలంలోని ధర్మారావుపేటలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయం, శివాలయం నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి లక్ష్మి, వెంకట్రావ్, ఎర్రబెల్లి రాజు, ప్రవళికలు రూ.5లక్షల 116విరాళాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ రాజేశ్వర్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో వెన్ను పూర్ణచందర్, వెంకటేశ్వర్‌రావు, రాజు, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న దాతలు

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి జాతర

● పార్టీల వారికి ప్రభబండ్ల జోరు

చెన్నారావుపేట : హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని కోనాపురంలో ప్రారంభమైన లక్ష్మీనర్సింహస్వామి జాతరకు భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకులు కట్టిన ప్రభబండ్లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్, సర్పంచ్ వెల్దె సుజాత సారంగం. ఎంపీటీసీ గుండాల మహేందర్, బొంత శ్రీను, కాంగ్రెస్ నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు అంగోత్ గోవింద్, ఉపాధ్యక్షుడు బానోత్ రాములు, ఉప సర్పంచ్ రాజేందర్, బాలాజీ, నర్సింహ, తిరుపతితో పాటు తదితరులు ఉన్నారు.

కొమ్మాలకు తరలిన ప్రభబండ్లు

చెన్నారావుపేట మండలంలోని ఈర్య తండా నుండి బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండిని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్, వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, స ర్పంచ్ కుండె మల్లయ్య, మండల నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డిలు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో అప్షన్ సభ్యులు మహ్మద రఫీ, సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ జెడ్పీటీసీ జున్నూతుల రాంరెడ్డి ,సర్పంచ్ సుంకరి లావణ్య నాయకులు మూడు రమేష్, కందకట్ల సాంబయ్య, మహేందర్ రెడ్డి, సాంబయ్య, సురేందర్, సాధు నర్సింగరావు, తదితరులు ఉన్నారు.



చెన్నారావుపేట: కొమ్మాలకు వెళ్తున్న ప్రభ బండి



కొమ్మాలకు తరలివెళ్తున్న కాంగ్రెస్ ప్రభ బండి

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభ బండిని ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకట్‌రెడ్డి, సర్పంచ్ సిద్దన రమేష్, తాళ్లపెల్లి నర్సయ్య, రమేష్, రాజేందర్, మంచాల సదయ్య, తదితరులు ఉన్నారు.



ప్రభ బండిపై రాణా ప్రతాప్‌రెడ్డి



చెన్నారావుపేట: కోనాపురం జాతరకు..

ప్రభలతో తరలిన బీజేపీ నాయకులు

నర్సంపేట : కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతర సందర్భంగా బీజేపీ నాయకులు ఏర్పాటు చేసిన ప్రభ బండ్లు బుధవారం తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ప్రభ బండ్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ మోటార్ల పంపిణీ



నల్లబెల్లి : ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతులకు మంజూరైన సబ్సిడీ మోటార్లను మండల కేంద్రంలోని రైతువేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యానవన శాఖ నర్సంపేట డివిజన్ ఇన్‌చార్జ్ తిరుపతి బుధవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. మొదటి విడతలో భాగంగా 20మంది రైతులకు సబ్సిడీ మోటార్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ నెల 10వ తేదీ లోపు దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ రెండో విడతలో అందిస్తామని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకాంత్ రెడ్డి, డీలర్ రవి, రైతులు అనుముల మల్లారెడ్డి, ఎడ్లే శ్రీకాంత్, బత్తిని రవి, గుండాల అనిల్ కుమార్, ఎడ్లే సునిత తదితరులు పాల్గొన్నారు.